

ఆశయాలను అచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు

- డా॥ బీఆర్ అంబేద్కర్

# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 66 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : (31-10-2021) పేజీలు : 7

janaswaramNEWS 9642067900

# మాదకద్రవ్యాల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్



**అమరావతి, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ నార్కొటిక్స్‌కు కేంద్రంగా మారిందని, రాష్ట్రంలో డ్రగ్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విరుచుకుపడ్డారు. దీని ప్రభావం యావత్‌దేశంపై చూపుతోందని, దీనికి ప్రధాన కారణం పాలకులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమేనని ధ్వజమెత్తారు. డ్రగ్స్, గంజాయి రవాణాపై బుధవారం ట్విట్టర్ వేదికగా చేసిన ట్వీట్లు కాకరేపుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి మూలాలు ఉన్నాయంటూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్, నల్గొండ రేంజ్ డీఐజీ రంగనాథ్, బెంగళూరు పోలీస్ కమిషనర్ కమల్‌పంత్, ఢిల్లీలో ఏసీపీ సంతోష్ కుమార్ మీనా మీడియాతో మాట్లాడిన వీడియో క్లిప్పింగ్‌లతో వరుస ట్వీట్‌లు చేశారు. అలాగే గంజాయి ముఠాలుగా పట్టుబడిన కథనాల క్లిప్పింగ్‌లను కూడా ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.

**2018లోనే ఫిర్యాదులొచ్చాయి :**

ఈ సందర్భంగా 2018లో తాను చేసిన పోరాట యాత్రను పవన్ కళ్యాణ్ గుర్తు చేసుకున్నారు. ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో ఉన్న గిరిజన ప్రాంతాల్లో పర్యటించినప్పుడు గిరిజనుల నుంచి అనేక ఫిర్యాదులు తనకు అందాయని తెలిపారు. ఆరోగ్యం, నిరుద్యోగం, అక్రమ మైనింగ్‌లతో పాటు ప్రధానంగా గంజాయి వ్యాపారం మాఫియాపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. విభిన్న నేరపూరిత ముఠాలు అక్కడ ఉన్నట్లు స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చారని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. గంజాయి సాగు వాస్తవంగా సామాజిక, ఆర్థిక అంశమని, విశాఖ మన్యం నుంచి తుని వరకు ఉపాధి లేక చదువులు పూర్తి చేసుకున్న యువత ఈ ట్రేడింగ్ లో చిక్కుకుంటున్నారని తెలిపారు. అయితే కింగ్ పిన్స్ మాత్రం ఎలాంటి రిస్క్ లేకుండా సంపాదించుకుంటున్నారని చెప్పారు. ప్రస్తుతం మన్యంలో గంజాయి పంట ముఖ్యదశలో ఉందని నవంబర్, డిసెంబర్ నుంచి కటింగ్ మొదలవుతుందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇంకా ఎక్కువగా గంజాయి బయటకు వెళ్తుందని తెలిపారు. గతంలో పోలీసులు, ఆబ్కారీ శాఖ అధికారులు గంజాయి పంటను ధ్వంసం చేసేవారని, ఇప్పుడు ఆ పనిని వదిలేసి బయటకు వెళ్లే దానిని

మిగతా 2లో...




## టీడీపీ.. దిగుజారుడు రాజకీయాలు మానుకోండి

- అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యాక్షులు, లాయర్ జయరాం రెడ్డి

2లో




యువత మద్దతిస్తే అధికారంలోకి జనసేన 2లో

శ్రమదానం స్ఫూర్తిని కొనసాగించండి 3లో

త్వరలో మండలాధ్యక్షులు, కమిటీల నియామకం చేపట్టాలి 4లో

రైతు భరోసా కేంద్రాల వలన ఉపయోగం ఏమిటి? 5లో



(మొదటిపేజీ తరువాయి)

## మాదకద్రవ్యాల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

పట్టుకుంటున్నారని చెప్పారు. స్థాని కంగా స్వాధీనం చేసుకున్న గంజాయి కంటే రాష్ట్రం దాటిపోతున్న సరుకు ఎక్కువగా ఉంటున్నదని పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా ఆరోపించారు.

**టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలి :**

గంజాయి రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టేం దుకు కేంద్ర ప్రభుత్వం అంతరాష్ట్ర టాస్క్‌ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ కోరారు. కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్‌ఫో ర్స్‌ను నియమించాలని సూచించారు.

## టీడీపీ.. దిగుజారుడు రాజకీయాలు మానుకోండి

**అనంతపురం, (జనస్వరం) :** టీడీపీ నాయకులు దిగుజారుడు రాజకీయాలు మానుకోవాలని జనసేనపార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి పి. భవాని రవికుమార్ పేర్కొన్నారు. జనసేనపార్టీ జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని, జనసేన పార్టీతో ఎటువంటి సంబంధం, కనీసం సభ్యత్వం కూడా లేని ఓ వ్యక్తిని పార్టీలోకి చేర్చుకొని, టీడీపీ లోకి జనసేన పార్టీ నాయకుడు చేరిక అంటూ పత్రికలకు ఎక్కడం ప్రభాకర్ చౌదరి కుటిల రాజకీయాలకు ప్రతీక అని మండిపడ్డారు. బుధవారం నగరంలోని 31వ డివిజన్ చెందిన అరుణ్ భాషను పార్టీ లోకి చేర్చుకుని, జనసేన పార్టీ నాయకుడు చేరిక అంటూ ప్రకటనలు ఇవ్వడం పద్ధతికాదన్నారు. అసలు ఎవరీ అరుణ్ భాష అని వారు ప్రశ్నించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం అవడాన్ని జీర్ణించుకోలేకనే ఇలాంటి కుతంత్రాలకు పాల్పడుతున్నారని, జనసేన నాయకులు నిబద్ధతతో పని చేస్తారని, తమ అధినేత పవన్ కళ్యాణ్ మార్గంలో నడుస్తారు తప్ప పార్టీలు మారే వ్యక్తులు మా వద్ద ఉండరని ఇతర పార్టీల నేతలు గుర్తుంచుకోవాలన్నారు. మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే జనసైనికుల ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, కార్యదర్శి కే.సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మెగాఫ్యామిలీ సేవకార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**విజయనగరం జిల్లా జనసేన నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణా రావు (బాలు)**



**విజయనగరం, (జనస్వరం) :** ప్రముఖ నటులు, మాజీ రాజ్యసభ సభ్యులు పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆచార్య సినిమా ప్రమోషన్లో భాగంగా విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు, త్యాడ రామకృష్ణారావు(బాలు) ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం విజయనగరం జనసేన పార్టీ కార్యాలయంలో మెగా ఫ్యామిలీ మెగాభిమానుల డిజిటల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు రవణం స్వామి నాయుడు, రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు పి.భవాని రవికుమార్ ఆదేశాలు మేరకు విజయనగరం జిల్లాలో డిజిటల్ కమిటీని వేసి, ఈ సమావేశాన్ని నిర్వహించామని, ఈ కమిటీ ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్ర చిరంజీవి యువత, అఖిల భారత చిరంజీవి యువత నుంచి వచ్చే ఆచార్య సినిమాకు సంబంధించిన వివరాలే కాకుండా మెగాస్టార్ చిరంజీవి చేసే సేవా కార్యక్రమాలు, ప్రపంచ వ్యాప్తంగా మెగాఫ్యామిలీ మెగాభిమానుల సేవల విశేషాలను సోషల్ మీడియా ద్వారా మండల కమిటీనుండి గ్రామ కమిటీ ద్వారా ప్రతీ గడపకు చేరే విధంగా చేయడమే లక్ష్యంగా ఈ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హాజరైన జనసేన ఝాన్సీ వీరమహిళ, జనసేన చేనేత వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి కాటం అశ్విని, పార్టీ సీనియర్ జిల్లా వీరమహిళ తుమ్మి లక్ష్మీరాజు మాట్లాడుతూ తెలుగుసినీజగత్తులో పెద్దదిక్కుగా వ్యవహరిస్తున్న మనందరి అభిమాననటులు, దైవసమానులు, చిరంజీవి సేవకు ప్రతిరూపమని, ఇటువంటి మెగాఫ్యామిలీకి మెగాభిమానులుగా ఉండటం మన అదృష్టమని, చిరంజీవి చేసే నేత్ర, రక్తదానం, ఆక్సిజన్ బ్యాంక్, అభిమానులకోసం చేసే అనేక సేవా కార్యక్రమాలను గూర్చి కొనియాడారు. అనంతరం విజయనగరం జిల్లా చిరంజీవి యువత సభ్యులంతా కలసి జనసేన పార్టీ ఝాన్సీ వీరమహిళలు ముదిలి సర్వమంగళ, ఎర్నాగుల గాయత్రి, పద్మశ్రీ దాస్, తుమ్మి లక్ష్మీరాజ్, కాటం అశ్విని, వబ్బిన గౌరీశ్వరీ, శ్యామల, భారతిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత, జనసేన ముఖ్య యువ నాయకులు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, లోపింటి కళ్యాణ్ బాబు, చెల్లూరి ముత్యాల నాయుడు, దాసరి యోగేష్, పతివాడ అచ్చిమ్ నాయుడు, మజ్జి శివశంకర్, సీనియర్ మెగాభిమాని మిమ్స్ చంటి, చరణ్, పళ్లెం కుమార స్వామి, డాక్టర్ మురళీమోహన్, లోక్ నాథ్, కులదీప్, కనపాక శివ, జి.పైడిరాజు జనసేన నాయకులు వీ. సన్యాసి నాయుడు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు జనసేన పార్టీ సిద్ధం



**రాజంపేట జనసేన నాయకులు చెంగారి శివప్రసాద్**

**రాజంపేట, (జనస్వరం) :** రాజంపేట మున్సిపల్ ఎన్నికల బరిలో తలపడేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని, ఈ ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధించి తీరుతామని రాజంపేట జనసేన నాయకుడు చెంగారి శివప్రసాద్ పేర్కొన్నారు. రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలపై ఇప్పటికే పార్టీ నాయకులతో, కార్యకర్తలతో చర్చించినట్లు తెలిపారు. అన్ని వార్డుల్లో జనసేన పోటీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, పిలుకూరి శంకర్, తొండరపు రాజేష్, అతీఫ్, భాను తేజ తదితరులు పాల్గొన్నారు.

# యువత మద్దతిస్తే అధికారంలోకి జనసేన



**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్**

**శ్రీకాకుళం, (జనస్వరం) :** రాబోయే రోజుల్లో జనసేన పార్టీ మరింత బలోపేతమై వచ్చే 2024 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు యువతే కీలక పాత్ర వహించాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రైవేటు కళ్యాణమండపంలో జిల్లాలోని పది నియోజకవర్గాల పార్టీ ఇంఛార్జ్ లతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ రాజకీయనేత పాండ్రంకి రాజేష్‌తో పాటు, సుమారు నలభై మంది యువకులు పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలను కప్పి శివశంకర్ పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి మీద నమ్మకంతో, అభిమానంతో పెద్దఎత్తున, యువత పార్టీలో చేరుతుండడం శుభపరిణామమన్నారు. వారసత్వ రాజకీయాలు నడుస్తున్నప్పటికీ గత ఎన్నికల్లో అతి సామాన్యులకు పార్టీ టికెట్లు ఇచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలో నిలబెట్టిన ఘనత కేవలం పవన్ కళ్యాణ్‌కి దక్కిందని, అయితే గెలుపోటములు సహజమని, మున్ముందు పార్టీని మరింత బలోపేతం చేసి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఇప్పటి నుండే యువత, పార్టీనేతలు, కార్యకర్తలు అలుపెరుగని సైనికుల్లా పని చేయాలని పిలుపు నిచ్చారు. వెనుకబడిన ఈ జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం మన అందరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఇతర పార్టీల్లో పనిచేసిన దాదాపు 150 కుటుంబాల వారు నేడు పార్టీలో చేరడం, పార్టీకి మరింత బలం చేకూరినట్లయిందన్నారు. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకూ మహిళలు, యువకులు జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. పాండ్రంకి రాజేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని స్పష్టం చేశారు. జనసేన ఉత్తరాంధ్ర సమన్వయకర్త పేడాడ రామమ్మోహన్ మాట్లాడుతూ, సమిష్టిగా పనిచేసి జనసేన పార్టీ 2024 ఎన్నికల్లో అధికారంలో వచ్చేందుకు దోహదపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సనపాల సంజయ్, రమేష్, తేజ, సందీప్, సోమేష్ రవిడి రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ఉద్యమించిన జనసేన పార్టీ నాయకులు**



**అనంతపురం, (జనస్వరం) :** అధికార పార్టీ నేతలు చివరికి గ్యాస్ కార్మికులను కూడా వదలడం లేదు. వారికి వచ్చే కూలీలు కూడా కమీషన్లు తీసుకోవడం సిగ్గు చేటు అని జనసేన నేతలు మండిపడ్డారు. గ్యాస్ కార్మికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ దృష్టికి తీసుకొచ్చారు. వరుణ్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక వడియంపేట వద్ద ఉన్న హెచ్‌పీ గ్యాస్ ప్లాంట్ వద్ద జనసేన ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి జనసేన నాయకులు, ప్లాంట్ ప్రతినిధులు, కార్మికులతో చర్చించారు. కార్మికులకు వచ్చే కూలీ డబ్బులను వారి అకౌంట్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల కూలీల డబ్బులు నుంచి కమిషన్ అడిగితే జనసేన ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, కార్యదర్శి సంజీవ రాయుడు, సంయుక్త కార్యదర్శి విజయ్‌కుమార్, ముపూరి కృష్ణ ఆకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానం స్ఫూర్తిని కొనసాగించండి



జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సమావేశంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్

హైదరాబాద్, (జనస్వరం) : జనసేన పార్టీ చేపట్టే ఏ కార్యక్రమమైనా సామాన్య ప్రజానీకం కష్టాలను, వారి నిత్య జీవనంలో ఎదుర్కొం టున్న రాజకీయ ఒత్తిళ్లను దూరం చేసేలా ఉం డాలని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఛిద్రమైపోయిన రహదారుల గురించి ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుగా సమస్యను అందరి దృష్టికి తీసుకువెళ్లి కనీసం మరమ్మతులకు తగిన గడువు ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. అప్పుడే శ్రమదానం ద్వారా మరమ్మతులను జనసేన పార్టీ చేపడితే ప్రభుత్వం అనుసరించిన పోకడలను ప్రజలం దరూ చూశారాన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో సానుకూల స్పందన వచ్చింది. శ్రమదానం స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా అధ్యక్షులకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమం రాష్ట్ర స్థాయి కావచ్చు, జిల్లా, మండల స్థాయిలో ఏ కార్యక్రమం నిర్వహించినా ముందుగా ఆ పరిధిలో దెబ్బ తిని ఉన్న ఒక రోడ్డుకు మరమ్మతు చేయాలని సూచించారు. ఆదివారం ఉదయం నుంచి హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అధ్యక్షుల సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సగటు మనిషి అభివృద్ధి, తద్వారా రాష్ట్రాభివృద్ధి అనేది మన పార్టీ లక్ష్యం. మనం ప్రజా పక్షం వహిస్తున్నాం. ఎవరికీ భయపడేది లేదు. ఏ అంశాన్నైనా ప్రజా కోణంలోనే విశ్లేషించి వారికి అండగా నిలుద్దాం. ప్రతి జిల్లాలో పర్యటనకు షెడ్యూల్స్ సిద్ధం చేస్తున్నాం. జిల్లాకు వెళ్ళినప్పుడే అక్కడ పార్టీ అంశాలపై సమగ్రంగా సమీక్షలు నిర్వహిస్తాను" అన్నారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులను జిల్లా అధ్యక్షులు, కార్యవర్గం అనుసంధానం చేస్తూ కొంటూ మన అధ్యక్షుల వారి ఆలోచనలను ముందుకు తీసుకువెళ్లాలి. నిర్దేశిత ప్రణాళిక ప్రకారం జిల్లా కార్యవర్గ సమావేశంలో చర్చించాలి. పార్టీ ఇచ్చే కార్యక్రమాలను ప్రభావవంతంగా నిర్వహించాలని చెప్పారు. పార్టీ మండల, గ్రామ స్థాయి కమిటీల నియామకానికి సూచనలు, సలహాలు ఇచ్చారు.

# విమర్శకు ప్రతి విమర్శలు వద్దు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

జనసేన నాయకులు రంగస్వామి




అనంతపురం (జనస్వరం) : రాష్ట్రంలో అధికార పార్టీ ప్రతిపక్షాల పార్టీ ఒకరిపై ఒకరు విమర్శలు మాని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని జనసేన పార్టీ మండల జనసేన నాయకులు రంగస్వామి పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్ రెడ్డిని బూతులు తిడుతున్నారు. వైసీపీ నాయకులు చంద్రబాబు నాయుడు తన అబద్దాలతో బూటకపు హామీలతో మభ్యపెట్టి నువ్వు ఓవర్ డైరెక్షన్ చేస్తూ తెలుగు తమ్ముళ్లను రెచ్చగొట్టి సీఎం వైయస్ జగన్ రెడ్డిపై అనుచిత అసభ్యకర విమర్శలు చేయించిన చంద్రబాబు నాయుడు పట్టాభి సీఎం జగన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని వైసీపీ నాయకులు పేర్కొంటే దాన్ని ప్రతి విమర్శగా గుండాలుగా టీడీపీ నాయకుల ఇళ్లపైన కార్యాలయం పైన వైసీపీ నాయకులు దాడులకు పాల్పడడం వైసీపీ గుండాయిజంనీకి నిదర్శనమన్నారు. వైసీపీ నాయకులు బెదిరింపులకు దాడులకు ఆస్తుల విధ్వంసాలకు భయపడే ప్రసక్తే లేదని కౌంటర్ ఇచ్చారు. ఇలా ఒకరిపై ఒకరు బురద చల్లే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని వీటినన్నిటిని ప్రజలు కూడా గమనిస్తున్నారని ప్రజలు కూడా తిరగబడే రోజులు దగ్గర ఉన్నాయి. బీజేపీ ఒకరిపై ఒకరు విమర్శించుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పై పోరాడటం లేదన్నారు. ప్రజాసమస్యలు ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం కూడా ప్రేక్షక పాత్ర చేసి కాలాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం అన్ని విధాల బాగుండాలంటే ప్రజా సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ జనసేన పార్టీ పేర్కొన్నారు. మా నాయకుడు పదవులు ఆశించకుండా ప్రజల కోసం పని చేస్తూ అధికార పార్టీని ప్రశ్నిస్తున్నారని పవన్ కళ్యాణ్ లాంటి నాయకుల తోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు.

# ధర్మవరంలో అధర్మం రాజ్యమేలుతోంది

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



ధర్మవరం, (జనస్వరం) : ధర్మవరంలో అధర్మం రాజ్యమేలుతోందని అధికార పార్టీ ఏకపక్ష నిర్ణయాలతో ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తీసుకోవడం మంచిది కాదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం మధుసూదన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ధర్మవరం నియోజకవర్గంలో "అరాచకాలు, భూకబ్జాలు పెరిగి పోతున్నాయని చివరకు రైతులు, కాయగూరల వ్యాపారస్తులును సైతం రోడ్డు పైకి తెచ్చిన ఖ్యాతి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికే దక్కుతుందన్నారు. రాత్రికి రాత్రి కాయకూరల వ్యాపారస్తుల రూములను పడగొట్టడం ఎంత వరకు న్యాయం అన్నారు. కాయగూరల వ్యాపారస్తులలో కొంత మంది వ్యక్తులు వైసీపీని వీడి ఇతర పార్టీలో చేరుతుండడంతో వారిపై ఉన్న కక్షను ఇతర వ్యాపారస్తులపై రుద్దడం భావ్యం కాదన్నారు. వ్యాపారస్తులతో చర్చించి సరైన నిర్ణయాన్ని తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు సైతం అధికార పార్టీకి అనుకూలంగా మారి ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ధర్మవరం నియోజకవర్గ ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ప్రజలకు మంచి చేసే జనసేన పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలన్నారు. రెడ్డి సామాజిక వర్గం సైతం ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పట్టణంలోని పలు స్థలాలను కబ్జా చేసి తమ స్వప్రయోజనాల కోసం పాటుపడే వ్యక్తులకు అధికారమిస్తే ఇలాగే ఉంటుంది అన్నారు. దాదాపు వంద సంవత్సరాలుగా మార్కెట్‌నే నమ్ముకున్న వందలాది వ్యాపారస్తుల కుటుంబాలతో పాటు వేలాది మంది రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. వ్యాపారస్తులకు అనువైన స్థలాన్ని చూపకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. జనసేన పార్టీ అభివృద్ధికి ఎప్పుడు అడ్డు పడదని, అయితే తీసుకునే నిర్ణయాలు మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు అడ్డ గిరి శ్యామ్ కుమార్, బెస్త శ్రీనివాసులు, గొట్లూరు రామాంజనేయులు, నాయుడు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం



అమలాపురం, (జనస్వరం) : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ప్రముఖ దళిత నాయకులు దామోదర సంజీవయ్య ఇంటిని స్మారక చిహ్నంగా తీర్చిదిద్దడానికి కోటి రూపాయలు విరాళం ప్రకటించడమే గాక కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేసిన పవన్ కళ్యాణ్‌కి రాష్ట్రంలోని దళితులంతా రుణపడి ఉంటారని అమలాపురం జనసేన దళిత నాయకులు అన్నారు. దళితుల ఆత్మగౌరవం కోసం నిలబడిన పవన్ కళ్యాణ్‌కి యావత్ దళిత జాతి రుణపడి ఉంటుందన్నారు. అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో అమలాపురం నియోజకవర్గం దళితులు పెద్ద సంఖ్యలో అమలాపురం పట్టణంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## బద్వేల్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీజేపీకి మద్దతు

జనసేన పార్టీ కార్యకర్తలతో సమావేశం



బద్వేల్, (జనస్వరం) : బద్వేల్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీజేపీకి మద్దతుగా "పూరమావిళ్ల" మండల విస్తృత సమావేశం జనసేన నాయకులు సోమి శెట్టి చిన్న ఆధ్వర్యంలో పూరమావిళ్ళ టౌన్ కమ్మావారి పాలెంలో జరిగింది. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ సభ్యులు తాతంశెట్టి నాగేంద్ర, ముఖరం చాన్, సుంకర శ్రీనివాస్ దిశానిర్దేశం చేశారు. వీరితో పాటు బద్వేల్ నియోజక వర్గ నాయకులు బసివి రమేష్, తుడిమెల్ల మురళి, ఈశ్వర్ రెడ్డి, స్థానిక మండల నాయకులు తోట బాలచంద్ర, లక్ష్మీపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

జనసేన నాయకులు పసుపులేటి సురేష్



తిరుపతి (జనస్వరం) : తిరుపతిలో జరుగుతున్నా ఎంఎన్ఓ, ఎఫ్ఎంఓ వారి "7వ రోజు దీక్ష జనసేన మద్దతు కోరిన బాధితులు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ తరుపున పాల్గొన్న పసుపులేటి సురేష్ మాట్లాడుతూ తిరుపతి రుయా ఆస్పత్రిలో కాంట్రాక్ట్ ఎంఎన్ఓ, ఎఫ్ఎంఓ వైద్య సిబ్బందిని (ఫ్రంట్ వారియర్స్) ను తొలగించడం అమానుషం అన్నారు. కరోనా క్లిష్ట పరిస్థితులలో కాంట్రాక్టు సిబ్బంది కరోనా బాధితులకు చేసిన సేవలు చిరస్మరణీయం.. జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు రుయా ఉన్నతాధికారులు సహృదయంతో వారిని తిరిగి విధుల్లోకి తీసుకోని బాధితులకు న్యాయం చేయాలని జనసేన పార్టీ తరపున కోరుతున్నాము. బాధిత ఎంఎన్ఓ, ఎఫ్ఎంఓలకు న్యాయం జరగకుంటే జనసేన పార్టీ వారికి అండగా నిలుస్తూ ఏ పోరాటానికైనా సిద్ధమని జనసేన నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హేమ కుమార్, బాబ్జి, అమృత, పసుపులేటి సురేష్, సుమన్, మునిస్వామి, బాలు, కిరణ్, సాయి దేవ్, సురేంద్ర రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధి ధ్యేయంగా.. సమస్యల సాధికారతే లక్ష్యంగా..

### జనసేన పార్టీ నగర మునిసిపల్ ఎన్నికల ప్రచారం



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ నాయకత్వంలో నెల్లూరు నగరం16వ డివిజన్‌లో శివాలయం వద్ద నుంచి సాయిబాబా మందిరం వరకు ఎలక్షన్ క్యాంపెయిన్ జరిగింది. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ సతమతమవుతున్న సింహపురి ప్రజలకు సంక్షేమమే లక్ష్యంగా జనసేన పార్టీ రానున్న స్థానిక ఎన్నికలలో అభ్యర్థులతో తలబడుతుంది. సమాజం ప్రత్యామ్నాయం కోరుకుంటుంది. ఆ మార్పులో భాగంగా జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు అందరూ ఆశీర్వదించ వలసిందిగా ప్రార్థిస్తూ జనసేన తరపున ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. డివిజన్లో మీకు అందుబాటులో ఉండే జనసేన జనసైనికులు పోటీ చేయనున్నారు. స్థానిక సమస్యలపై ఈ రోజు దాకా ప్రశ్నించిన జనసేన ఈ రోజు స్థానిక నాయకత్వాన్ని కోరుకుంటుంది ప్రజలందరూ దీవించి ఎవరి ఆధీనంలో లేని మా నాయకులకు ఓట్లు వేసి బ్రతుకు భారం చేస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పవలసినదిగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర నాయకులు సుజయ్ బాబు, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు ఎస్కే సాయి బాబా భరత్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ, టీడీపీ నుంచి జనసేనలోకి చేరికలు



**అరకువేలి, (జనస్వరం) :** అరకు నియోజకవర్గం అరకు వేలి మండలం సుంకరమెట్ట పంచాయితీ పరిధిలోగల పిరిబంధ గ్రామంలో జనసేన పార్టీ నాయకులు సాయిబాబా, దూరియా, రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయా గ్రామంలో పర్యటించి, గ్రామస్తులతో సమావేశమై గ్రామంలో ఉన్న సమస్యల మీద చర్చించారు. అనంతరం సాయి బాబా, రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నటువంటి జనసేన పార్టీకి మీరు మద్దతు ఇవ్వాలని వారితో సూచించారు. అనంతరం టీడీపీ, వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. సాయిబాబా వారికి కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురెయ్యి మంచానపడి ఉన్న బాధితులకు, దీర్ఘకాలంగా వ్యాధితో బాధపడుతున్న ఓ గిరిజనుడకు భరోసానిస్తూ వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జానీ, బాబురావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మండలాధ్యక్షులు, కమిటీల నియామకం చేపట్టాలి

### జిల్లా అధ్యక్షులకు ఆదేశాలు ఇచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్



**హైదరాబాద్, (జనస్వరం) :** రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో అభ్యర్థులను బరిలోకి నిలపాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారని పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో ప్రతి డివిజన్, వార్డుల్లో జనసేన అభ్యర్ధులను నిలబెట్టి వారి విజయం కోసం కృషి చేయాలని సూచించినట్టు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జిల్లాల అధ్యక్షులతో పవన్ కళ్యాణ్, పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా పార్టీ కార్యక్రమాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఉదయం 11గం. నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ సమీక్షా సమావేశం కొనసాగింది. జిల్లాల అధ్యక్షులు ఇచ్చిన నివేదికలను సమీక్షించి పవన్ కళ్యాణ్ వారికి పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం కందుల దుర్గేష్, అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి. వరుణ్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డిలతో కలిసి సమావేశ వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుల వారితో జరిగిన సమీక్ష సమావేశంలో తొమ్మిది అంశాలపై తీర్మానం చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులను నియమించిన జిల్లాల్లో నవంబర్ 15వ తేదీ నాటికి పార్టీ మండలాధ్యక్షులు, మండల కమిటీల నియామక ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ మొత్తం 15 రోజులలో పూర్తి చేయాలని అధ్యక్షుల వారు ఆదేశించారు. త్వరలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జిల్లాల పర్యటనలు ప్రారంభం కానున్నాయి. పర్యటనల్లో భాగంగా అధ్యక్షుల వారు ప్రతి జిల్లాల్లో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్షిస్తారు. అనంతరం కార్యాచరణకు రూపకల్పన చేస్తారు. దీంతో పాటు జిల్లాల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇసుక తవ్వకాలు, అక్రమ మైనింగ్, పోలీస్ శాఖకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించాం. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రోజు 144 సెక్షన్, సెక్షన్ 30లు అమల్లో ఉండడం, చిన్నపాటి వినతిపత్రం ఇవ్వడానికి కూడా పోలీసులు అడ్డగించి, ఇబ్బందులు పెట్టడం వంటి అంశాలు, శాంతి భద్రతల అంశాలను పార్టీ అధ్యక్షుల వారి దృష్టికి తీసుకు వచ్చాం. ప్రభుత్వ పథకాల అమలు వ్యవహారంలో ఫించన్లు ఆపివేయడం, రేషన్ కార్డులు తీసివేయడం, అమ్మ ఒడి వాయిదా వేయడం లబ్దిదారులకు న్యాయంగా అందాల్సిన లబ్ది రాకపోవడం వంటి అంశాలు సమావేశంలో చర్చకు వచ్చాయి. జిల్లాల వారీగా ప్రత్యేకంగా ఉన్న సమస్యలపై జనసేన శ్రేణులు పోరాటం చేయాలని నిర్ణయించడం జరిగింది. అలాగే స్థానిక సమస్యల మీద పోరాటం చేయాలని, రాష్ట్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద అధ్యయనం చేసి ఒక నోట్ తయారు చేసి జిల్లా అధ్యక్షులు, కార్యవర్గానికి పంపాలని అధ్యక్షుల వారు సూచించారు. దీంతో పాటు పార్టీ క్రియాశీలక సభ్యులను బలోపేతం చేసే దిశగా వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం" అన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ గుంటూరు. జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవింద రావు, పార్టీ అధ్యక్షుల రాజకీయ కార్యదర్శి పి.హరి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర మత్స్యకార తీర ప్రాంతాల్లో మొదటి రోజు పర్యటించిన జనసేన నాయకులు

**విశాఖపట్నం, (జనస్వరం) :** ఉత్తరాంధ్రా మత్యకార తీర ప్రాంతాలల్లో ఈనెల 25, 26, 27 తేదీల్లో మత్యకార వికాస విభాగం పర్యటనలో భాగంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ పర్యటన కొనసాగుతుంది. మొదటి రోజు పర్యటనలో భాగంగా విశాఖ తీరప్రాంతమైన మత్యసంపదపై ఆధార పడిన చిరు వ్యాపారులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వైజాగ్ ఫిషింగ్ హార్బర్ బోట్ ఓనర్స్ వారు వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగింది. తదుపరి గంగవరం ఫిషింగ్ హార్బర్ నిలిపివేత కారణంగా ఎంతో మంది జీవనోపాధి కోల్పోయామని సంబధిత మత్యకారులు వారి సమస్యలను జనసేన రాష్ట్ర



మత్యకార వికాస విభాగం వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వారి సమస్యలన్నీ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి వారి సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. మత్యకార తీరప్రాంత ప్రజల్లో జనసేనపార్టీకి విశేష స్పందన వస్తుంది. ఎన్నడూ లేని విధంగా పార్టీ పట్ల వారి ఆదరణ, అభిమానం, ఆసక్తి మత్యకారుల్లో చూసాము. ఇది ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని, ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుందని, వారిని ఆదరించి ఓటు వేసినందుకు మేము చాలా నష్టపోయామని వాపోయారు. ఈ పర్యటనలో రాష్ట్ర మత్యకార వికాస విభాగం ఛైర్మన్ బొమ్మిడి నాయకర్, రాష్ట్ర కార్యదర్శి కంబాల దాసుబాబు, గంటసాల వెంకటలక్ష్మి, జనసేనపార్టీ మత్యకార ముఖ్య నాయకులు పల్లేటి బాపన దొర, కుమార్, రాష్ట్ర మత్యకార కార్యవర్గ సభ్యులు జనసేనపార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

**అవనిగడ్డ, (జనస్వరం) :** కృష్ణా జిల్లా అవ నిగడ్డ నియోజకవర్గం, అవనిగడ్డ గ్రామం లో, సీతయలంక వద్ద ఉన్న డా బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి జన సేన పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ప్రముఖ దళిత నాయకుడు దామో దరం సంజీవయ్య స్మారక భవనం అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ కోటి రూపాయలు విరాళం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో ఏఐసీసీ ప్రెసిడెంట్‌గా, కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేసి ప్రజలు గుండెల్లో నిలిచిపోయారు. 1960 నుండి 1962 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభి వృద్ధి కోసం పనిచేసి, ఎన్నో ప్రాజెక్ట్ కట్టి ంచి, ఆయన ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు సుమారు 6 లక్షల ఎకరాలు నిరుపేద కుటుంబాలు వారికి పంచి పెట్టటం జరిగి ంది. పేదల పెన్నిధి సంజీవియ్య జ్ఞాపకం గా, కర్నూలులో ఆయన నివాస గృహంను స్మారక భవనంగా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయటం కోసం కోటి రూపాయలు విరాళం ప్రకటించారు. అదే



విధంగా కర్నూలు జిల్లాకు దామోదరం సం జీవియ్య జిల్లా పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే జన సేన పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మేమే కర్నూలు జిల్లాకు ఆయన పేరు పెడతామని ప్రకటించారు. ఆయన స్మారక భవనం అభివృద్ధికి విరాళం ప్రకటించినం దుకు కృతజ్ఞతలుగా అవనిగడ్డ నియోజక వర్గ జనసేన తరపున ముందుగా డా బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జనసేన పార్టీ నాయకులు రాయ పూడి వేణుగోపాల్ రావు, లీగల్ సెల్ ప్రధా న కార్యదర్శి బాసు నాంచారయ్య నాయు డు, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, ఉప కార్యదర్శి షరీఫ్, జనసేన పార్టీ నాయకులు, బాధర్ల లోలక్ష నాయుడు, రాజనాల వీర బాబు, తోట ఆంజనేయులు, అన్నవరెడ్డి ఏసుబాబు, ఎంపీటీసీ బాను, శ్రీమన్నారాయణ, పప్పుశెట్టి శ్రీనివాస్ రావు, నాగ రాజు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాల వలన ఉపయోగం ఏమిటి?

**కృష్ణా జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్**



**కృష్ణా, (జనస్వరం) :** రైతు ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం కేవలం మాటలు, అంకెల గారడి, పేపర్ యాడ్స్ కి తప్పా! ఏ విధంగా అన్నం పెట్టే రైతన్నలను ఆదుకుంటుంది అని కిషోర్ కుమార్ పత్రిక ముఖంగా తెలియచేసారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన షేక్ కరీం సాహెబ్ అనే కౌలు రైతు అప్పు తెచ్చుకుని తన కష్టంతో పంట పండించుకుని తొమ్మిది నెలల క్రితం సుమారుగా 90 క్వింటాలు మొక్కజొన్న పంటను ప్రభుత్వ మార్కెట్ యార్డుకి అమ్మిన తాలూకా లక్ష యాభై వేల రూపాయలు డబ్బులు రాకపోవటంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నారు. మరి గతంలో కూడా ఇదే గ్రామానికి చెందిన సత్య అనే రైతు కూడా అనేక కారణాల చేత ఆత్మహత్య చేసుకున్నారు అని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని జనసేన పార్టీ తరుపున ఒకటే ప్రశ్నిస్తున్నాము. మీరు ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టిన రైతు భరోసా కేంద్రాల వలన ఉపయోగం ఏముంది అని, ఇదే గ్రామంలో రెండు రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి వాటి వలన రైతులకు ఏం ఉపయోగంలేదని పంట పండించుకోటానికి విత్తనాలు ఉండవని, రసాయనాలు ఉండవని, పోనీ అప్పు తెచ్చుకుని పంట పండించుకుంటే కొనేవారు ఉండరని ఒకవేళ కొన్న కూడా ప్రభుత్వం నుంచి డబ్బులు రావని తెలియచేసారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి అని అందరూ రైతులకు ఎన్నికల సమయంలో ఇష్ట మొచ్చినట్టు వాగ్దానాలు ఇచ్చి ప్రభుత్వాలు స్థాపించి రైతులకు జీవితాలు లేకుండా చేసి ఆత్మహత్యల పాలు చేస్తున్నారని తెలిపోయారు. రైతులకు న్యాయం జరగాలంటే అది కేవలం ఒక్క జనసేన పార్టీ వలన మాత్రమే సాధ్యం అని, వచ్చేది మన ప్రభుత్వమే అని పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో నిజమైన రైతు రాజ్యం చూస్తారని తెలిపారు. ఈ ఆత్మహత్య మీద సంబంధిత అధికారులు స్పందించాలని ఆ రైతుని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## జనసేనలోకి వైసీపీ పార్టీ కీలక నాయకులు



**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లాలో వైసీపీ యువజన విభాగం నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గాదం సతీష్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతూ గాదం సతీష్ పార్టీలోకి రావడం ఎంతో ఆనందదాయకమని, వైసీపీ సీనియర్ నాయకులు పార్టీ సిద్ధాంతాలు నచ్చి మా పార్టీలో చేరి, బలోపేతానికి కృషి చేస్తానని మాట ఇవ్వడం శుభపరిణామమని, దీర్ఘకాలంగా ప్రజలకు సేవ చేస్తున్న నాయకులను మా జనసేన పార్టీ ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు బాధ్యాతాయుతమైన పదవులతో గౌరవించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గాదం సతీష్ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగిందని, వైసీపీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శిగా రాజీనామా చేసి జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ అధ్యక్షులు సూచనలతో పని చేసుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, నెల్లూరు నగర నాయకులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కమిటీ కార్యదర్శి కొట్టె వెంకటేశ్వర్లు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి జనసేనలోకి వలసలు



**పిఠాపురం, (జనస్వరం) :** పిఠాపురం నియోజకవర్గంలో జనసేనపార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో పిఠాపురం పట్టణం 10వ వార్డుపుణ్యమాంతుల సూర్యనారాయణ మూర్తి పట్టణ జనసైనికుల నేతృత్వంలో కొంతమంది యువకులుకి జనసేన పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాకినీడి శేషుకుమారి మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆదర్శాలుకు అనుకూలంగా మేము సైతం అని మీ బాటలో అడుగు వేస్తామని పదో వార్డ్ యువకులు ముందుకు రావడం జరిగింది. ఇలాగే మన జనసైనికులు ప్రతి ఒక్కరు పనిచేసి జనసేన పార్టీకి బలంగా నిలబడాలని జిల్లా అధ్యక్షులు సమక్షంలో డిసెంబర్ ఐదో తారీఖున మన పట్టణంలో ఉన్న కార్యాలయం ప్రారంభించి ఆ రోజున పార్టీలోకి జాయినింగ్ భారీ స్థాయిలో ఉంటాయని తెలియజేశారు. అలాగే వైజాగ్ స్టీల్ ప్లాంట్ బాధితులకు 31వ తారీఖున పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు మధ్యాహ్నం రెండు గంటలకు ప్రసంగిస్తారు. కావున ప్రతి జనసైనికులు నాయకులు వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాటి మధు బాబు, పుణ్యమాంతుల సూర్యనారాయణ మూర్తి, వేల్పుల చక్రధర్, బొజ్జ కుమార్, గరగా బాబీ, బుర్ర సూర్య ప్రకాష్, లంక పురుషోత్తమరావు, మైనంబత్తుల చిన్న, సీకోటి రాజశేఖర్, పసుపులేటి గణేష్, పి చిన్న, దాకే ప్రసాద్, రాయి వెంకటరమణ, లంకా ప్రసన్న కుమార్, మాకన లారా జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు



**గుంటూరు (జనస్వరం) :** కొల్లూరు మండలం, పెసర్లంక గ్రామంలో మండలంలో అన్ని గ్రామాల ప్రజల గురించి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గుంటూరు నగరంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకరంతో ఈ కార్యక్రమం జరిగింది. సుమారు 500 మంది ప్రజలు అన్ని గ్రామాల నుండి వచ్చి వైద్య సదుపాయాన్ని వినియోగించుకున్నారు. ఆదిత్య హాస్పిటల్ వైద్యుల బృందం మాట్లాడుతూ గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, వివిధ రకాల డాక్టర్స్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని ప్రజలకి బీపీ, రక్త పరీక్ష మొదలు ఈసీజీ వరకు అన్నిరకాల పరీక్షలు సకాలంలో ఉచితంగా నిర్వహించి తగు మందులు అందచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి తోడ్పాటు అందించిన గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులకు మంచాల రామకృష్ణ, కోన రామాంజనేయులు విజయవంతంగా నిర్వహించిన జనసైనికులకి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మండల జనసేన నాయకులు మాట్లాడుతూ త్వరలో ఈ కార్యక్రమాన్ని వేమూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ మిగిలిన గ్రామాల్లో, మండలాల్లో మళ్లీ జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కమ్మెల శ్రీనివాసరావు, పెసర్లంక సర్పంచ్ వెలివల శివనాగమణి రత్తయ్య, పెసర్లంక - పెదలంక ఎంపీటీసీ వెలివల శివసుబ్రమణ్యం, చావలి గ్రామ ఎంపీటీసీ నగేష్, పెసర్లంక గ్రామ ఉప సర్పంచ్, 10 మంది వార్డు మెంబర్లు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల జలాశయం వద్ద జనసేన నాయకుల ఆందోళన



**అనంతసాగరం, (జనస్వరం) :** సోమశిల జలాశయంలో దిగువ ప్రాంతంలో చేపలు మృత్యువాత పడిన విషయంపై జనసేన నాయకులు లక్ష్మీకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సోమశిల జనసేన నాయకులు లక్ష్మీ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గతంలో కూడా చేపలు మృత్యువాత పడ్డాయని, అందుకు కారణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అని ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆ సమయంలో జాలర్లు చేపల వేట సాగిస్తూ ఉన్నట్లుయితే మరి జాలర్లు పరిస్థితి ఏమిటని వాపోయారు. ఇలాంటి సంఘటనలు జరగడం ఇది రెండోసారి ఐనా జలాశయం అధికారులు, మత్స్యశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని, ఇకనైనా అధికారులు స్పందించి చేపలు మృతి చెందడానికి గల కారణాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. అధికారులు చేపల మృత్యువాతపై చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతసాగరం మండల జనసేన పార్టీ అధికార ప్రతినిధి రవి, జనసేన నాయకులు శివ, పవన్, జననాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంచార్జ్ వినుత కోటా ఆధ్వర్యంలో KNOW MY CONSTITUENCY DAY -7రోజు కార్యక్రమం



**శ్రీకాళహస్తి (జనస్వరం) :** నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కార దిశగా, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం దిశగా నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ప్రారంభించిన KNOW MY CONSTITUENCY కార్యక్రమంలో భాగంగా ఏర్పేడు మండలం, చెల్లూరు అరుంధతి వాడ గ్రామంలో పర్యటించారు. మొదటగా గ్రామంలో అమ్మ వారి దేవాలయంలో జాతర పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించి అక్కడి ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ క్రింది సమస్యలను ప్రజలు వినుత దృష్టికి తీసుకువచ్చారు.

1. గ్రామానికి రాకపోకలకు బస్ సౌకర్యం లేదు: గ్రామంలో స్కూల్‌కి వెళ్ళే పిల్లలు 3-4 కి.మీ నడిచి వెళ్లాలి, అత్యవసరం ఆరోగ్య సమస్య అయిన ప్రయాణించడానికి ఎలాంటి సౌకర్యం లేదు. బస్ సౌకర్యం లేక గ్రామంలో ప్రజలు 3-4 కి.మీ నడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు.
2. గ్రామంలో బాల్వాడి స్కూల్ లేదు, ప్రాథమిక స్కూల్ కూడా లేదు. గ్రామంలో పిల్లలు స్కూల్‌కి వెళ్ళాలి అన్న 3-4 కి.మీ పక్కన ఉన్న గ్రామానికి వెళ్ళి చదువుకోవాలి. బస్ ప్రయాణ సదుపాయాలు లేక పిల్లలు 3-4 కి.మీ నడవలేక బడి మానేస్తున్నారు.
3. గ్రామంలో స్ట్రీట్ లైట్స్ లేవు.
4. స్మశానానికి దారి లేదు.
5. తాగునీటి కొరకు టాంక్ సౌకర్యం లేదు.
6. రైతులకు పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర దొరకట్లేదు. ప్రభుత్వం కొనుగోలు చేసే కార్యక్రమాలు అస్సలు చేయటం లేదు.
7. చదువుకున్న యువతకి ఉద్యోగాలు లేవు.

గ్రామస్థుల సమస్యలను విన్న వినుత కోట మండల అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకుని వెళ్లి పరిష్కారం అయ్యే వరకు ప్రజల వెంట నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ ను గంజాయి ఆంధ్రగా మార్చారు

- అన్ని రాష్ట్రాల పోలీసులు ఆంధ్రప్రదేశ్ వైపు వేలెత్తి చూపుతున్నారు
- వైసీపీ పాలనలో గంజాయి సాగు పెరిగిపోయింది
- రాష్ట్ర ప్రతిష్ఠ దిగజారుతున్నా సీఎం నుంచి స్పందన లేదు
- గంజాయి స్మగ్లర్లు పోలీసులు మీద దాడులు చేస్తున్నారు
- గంజాయి సాగు ధ్వంసానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి
- మీడియా సమావేశంలో జనసేన అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్



విజయవాడ, (జనస్వరం) : దేశం మొత్తం అన్నపూర్ణగా చెప్పుకొనే ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు గంజాయి ఆంధ్ర, డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్‌గా మారిపోవడం అత్యంత బాధాకరమని జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రతిష్ఠ రోజు రోజుకీ దిగజారుతుందన్న ఆవేదనలో ప్రజలు ఉంటే సీఎం జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేకుండా పోయిందన్నారు. గంజాయి, డ్రగ్స్ వ్యవహారం విద్యార్థులను కూడా ప్రభావితం చేసే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని ఆరోపించారు. గంజాయి సాగు, అక్రమ రవాణా విషయంలో చూసీచూడనట్లు ఉంది తప్పులు చేసే టీడీపీ ప్రతిపక్షంలో కూర్చుందని, వైసీపీ అంతకు మించి ఎక్కువ నిర్లక్ష్యంతో మరిన్ని తప్పులు చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి గంజాయి స్థావరాలను ధ్వంసం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ "రాష్ట్రంలో గంజాయి సాగు నిర్మూలన మీద ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందో జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. దేశంలో ఎక్కడ చూసినా గంజాయి, డ్రగ్స్ మూలాల పేరెత్తితే అక్కడున్న పోలీసు అధికారులు ఆంధ్రప్రదేశ్ వైపు వేలెత్తి చూపుతున్నారు. ఆంధ్రప్రదేశ్, విశాఖ నుంచి వస్తుందని చెబుతున్నారు.

**-ప్రభుత్వ ముఖ్య సలహాదారు ఎందుకు ఖండించడం లేదు?**

"అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ని డగ్స్ ఆంధ్రగా మార్చారన్న ఆవేదన ప్రజల్లో ఉంది. సీఎంలో మాత్రం చలనం కనబడడం లేదు. బాధ కలగడం లేదు. మాట్లాడితే మీడియా ముందుకు వచ్చే ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి కూడా ఈ వ్యవహారంపై ఒక్క సమావేశం పెట్టడం లేదు. గంజాయిని నిర్మూలిస్తాం, సాగును ధ్వంసం చేస్తాం. సరిహద్దులు దాటకుండా చర్యలు తీసుకుంటాం అని ఎక్కడా చెప్పడం లేదు. అన్ని రాష్ట్రాల పోలీసులు ప్రెస్ మీట్లు పెట్టి గంజాయి అక్రమ రవాణా విషయంలో ఏపీ వైపే వేలెత్తి చూపుతున్నారు. మరి సజ్జల రామకృష్ణా రెడ్డి ఎందుకు ఖండించడం లేదు. ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం" అని ఆయన అన్నారు.

**- స్మగ్లింగ్ వెనక ఉన్న బడా బాబులని చూపాలి**

"సీఎం జగన్ రెడ్డి పాలనలో గంజాయి సాగు విపరీతంగా పెరిగిపోయింది. ఎక్కడా గంజాయి సాగును ధ్వంసం చేయడం లాంటి చర్యలు కనబడడం లేదు. పోలీసులు, ఎక్సైజ్ శాఖను జట్టుగా తయారు చేసి గంజాయి పంటను ధ్వంసం చేసేందుకు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నాం. గంజాయి స్మగ్లింగ్ వ్యవహారంలో చిన్న చిన్న నేరస్తుల్ని మాత్రమే అరెస్టు చేసి మీడియాకు చూపెడుతున్నారు. అసలైన స్మగ్లర్లు, వెనుకున్న బడా బాబుల్ని మీడియాకు చూపించాలని డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వ్యవహారాలు విద్యార్థులను సైతం ప్రభావితం చేస్తున్నాయి. "బుధవారం విజయవాడలో పోలీసులు ప్రెస్ మీట్ పెట్టి సుమారు 7 వేల కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు, 560 మందికి కౌన్సిలింగ్ ఇస్తున్నట్టు చెప్పడం రాష్ట్రంలో పరిస్థితులు ఏ స్థాయికి దిగజారాయో చెప్పకనే చెబుతున్నాయి. ఈ ప్రభుత్వం యువతను, విద్యార్థులను ఎలా నిర్వీర్యం చేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలి" అని తెలిపారు.

**- దాడులు చేస్తున్నా పోలీసు సంక్షేమ సంఘం స్పందించదేం?**

"అటు చూస్తే గంజాయి స్మగ్లర్లు పోలీసుల మీద కూడా దాడి చేస్తున్నారు. లంబసింగి, అన్నవరం గాలిపాడు దగ్గర పోలీసుల్ని వెంటాడి దాడి చేశారు. అసలు స్మగ్లర్లకు ఇంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందో. వారికి ప్రభుత్వంలో ఉన్న ఏ పెద్ద మనుషుల మద్దతు ఉందో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. పోలీసులు మీద విచ్చలవిడిగా దాడులు జరుగుతుంటే.. ఏ రాష్ట్ర పోలీసులైనా కావచ్చు.. పోలీసు సంఘాలు ఏమయ్యాయి. ఎవరైనా ఒక మాట మాట్లాడితే విలేఖర్ల సమావేశం పెట్టే మీరు ఈ రోజు స్మగ్లర్లు, గంజాయి రవాణా ముఠాలు పోలీసుల మీద దాడి చేస్తుంటే ప్రెస్ మీట్లు ఎందుకు స్పందించటం లేదు. రాయలసీమలో వైసీపీ ఎంపీపీ భర్త సీఐ గారిని గుండెల మీద చేతులు వేసి తోసేస్తే విలేఖర్ల సమావేశం పెట్టరా? అది పోలీస్ శాఖకు అవమానం కాదా? దీని మీద పోలీస్ సంక్షేమ సంఘం స్పందించాలి" అని ప్రశ్నించారు.

**- వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్ర అన్యాయం**

రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం రోజున స్పందించారు. ఇది సామాజిక, ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న అంశమని చెప్పారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు పెరిగిందంటే ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఆర్థిక వనరులు, ఉపాధి అవకాశాలు లేకపోవడమే కారణం. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పగలరా? వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. ఉపాధి అవకాశాలు లేవు. ఉద్యోగాలు లేవు. యువత పొట్టకూటి కోసం తప్పుడు మార్గాల్లోకి వెళ్తున్నారు. దీనంతటికీ వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, మౌలిక వసతులు మెరుగుపర్చడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉపాధి అవకాశాలు లేకే యువత పక్కదోవ పడుతున్నారు. క్రిమినల్స్ వలలో పడుతున్నారు" అని అన్నారు.

**- సబ్ ప్లాన్ నిధులు మళ్లించుకున్నారు**

"2020-2021 ఏడాదికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ. 26 వేల కోట్లు ఉంటే ఈ ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.13వేల కోట్లు మాత్రమే. ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధికి, ఉన్నత విద్యకి కేవలం రూ. 300 కోట్లు వినియోగించారంటే ఈ ప్రభుత్వం వారి అభివృద్ధికి ఏ స్థాయిలో కట్టుబడి ఉందో అర్థం చేసుకోవాలి. మిగిలిన డబ్బు మొత్తం ఇతర పథకాలకు మళ్లించడం ఆ వర్గాల అభివృద్ధి మీద జగన్ రెడ్డి మీద ఉన్న చిత్తశుద్ధిని తెలియ చేస్తుంది. వైసీపీ నాయకులు ఎస్సీ, ఎస్టీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించినప్పుడు అక్కడ గిరిజనులు ఉపాధి అవకాశాలు లేవు, మౌలిక వసతులు లేవన్న విషయాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గంజాయి అంశాన్ని కూడా ప్రస్తావనకు వచ్చింది. దీని మీద పవన్ కళ్యాణ్ స్పందించారు" అని ఆయన అన్నారు.

**- వైసీపీ కనుమరుగుకాక తప్పదు**

"టీడీపీ హయాంలో కూడా గంజాయి రవాణా ఉంది. కానీ ఇంత దారుణమైన పరిస్థితి లేదు. వారు తప్పులు చేయబట్టే ప్రజలు ప్రతిపక్షానికి పరిమితం చేశారు. వైసీపీ నాయకులు అంతకు మించి తప్పులు చేస్తున్నారు. 151 సీట్లు వచ్చాయి కదా మనల్ని ఎవరు అడుగుతారన్న అహంభావంతో ఉన్నారు. ప్రజలు తలుచుకుంటే చివరి ఒకటి లేచిపోతుంది జాగ్రత్త. మీరు రాష్ట్రంలో కనుమరుగయ్యే పరిస్థితి త్వరలోనే వస్తుందని హెచ్చరిస్తున్నాం" అని అన్నారు.

**- ఉత్తరాంధ్ర దాన్ మాట్లాడరేం?**


డ్రగ్స్ మూలాలన్నీ ఏజెన్సీ చుట్టూ తిరుగుతుంటే ఉత్తరాంధ్ర కింగ్, సీఎం తరఫున విశాఖ ప్రతినిధి విజయసాయి రెడ్డి ఎందుకు స్పందించడం లేదు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు వేలెత్తి చూపిస్తుంటే, ఆ మూలాలు ఉత్తరాంధ్ర వైపు కనబడుతుంటే విజయసాయి రెడ్డి ఎందుకు స్పందించడం లేదు. ఆయన మౌనంగా ఉండటం వెనక ఏవైనా బలమైన కారణాలు ఉన్నాయా? నవంబర్, డిసెంబర్ నెలల్లో గంజాయి సాగు కోతకు వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖను, ఎక్సైజ్ శాఖను అప్రమత్తం చేసి 30 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. పంట మొత్తాన్ని ధ్వంసం చేయాలి. అలా చేయకపోతే ఈ సమాజం తీవ్రంగా నష్టపోతుంది" అని అన్నారు.

**- విశాఖ ఉక్కు కోసం సీఎం కూడా బయటకు రావాలి**

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 5 కోట్ల మంది ప్రజలతో విడదీయరాని అనుబంధం ఉంది. ఎంతో మంది ప్రజాప్రతినిధుల రాజీనామాలు, 32 మంది ప్రాణ త్యాగాలతో నిర్మించబడిన ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేస్తామంటూ కేంద్రం ముందుకు వెళ్తుంటే ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. సీఎం చూస్తే ప్రభుత్వం తరఫున ఒక లేఖ రాసి సరిపెట్టారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా శ్రేయస్సు మీకు పట్టదా? విశాఖ ఉక్కు కోసం 1970లో 7గురు ఎంపీలు, 67 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. ఈ రోజు విశాఖ ఉక్కును కాపాడడం కోసం అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎందుకు రాజీనామా చేయడం లేదని జనసేన పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నాం. పవన్ కళ్యాణ్ విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడాలని పీఏసీ చైర్మన్ పర్యటనలో పరిరక్షణ కమిటీ సభ్యులు విన్నవించారు. వారి విన్నపం మేరకు ఈ నెల 31వ తేదీన పవన్ కళ్యాణ్ లక్షలాది మందితో ఉక్కు ఉద్యమానికి మద్దతు తెలియచేయనున్నారు. నాడు కేంద్రం నుంచి ప్రకటన వెలువడిన వెంటనే ప్రైవేటుపరం చేయొద్దంటూ ఢిల్లీ వెళ్లి అమిత్ షాకి వినతిపత్రం సమర్పించింది కూడా పవన్ కళ్యాణ్ మాత్రమే. ఆ విషయాన్ని రాష్ట్ర ప్రజలంతా గ్రహించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం పోరాడుతున్న పవన్ కళ్యాణ్ ఒక పక్క.. జైలు, బెయిలు, వ్యక్తిగత స్వార్థం కోసం ప్రజల్ని మభ్యపెడుతున్న జగన్ రెడ్డి మరో పక్క ఉన్నారు. ఈ విషయాన్ని కూడా ప్రజలు గ్రహించాలి" అన్నారు.

## ఎయిడెడ్ విద్యాసంస్థల స్వాధీనాన్ని ఆపాలి


**అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి**



అనంతపురం, (జనస్వరం) : రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా భావితరాలకు విద్యను దూరం చేసే విధంగా వ్యవహరిస్తోంది. అందులో భాగంగానే ఎయిడెడ్ విద్యాసంస్థలను స్వాధీనం చేసుకోవాలని కుటిల ప్రయత్నం చేస్తోందని వెంటనే ఈ దుశ్చర్యను ఆపాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎయిడెడ్ విద్యా సంస్థలపై ఉన్న తమ మమకారాన్ని, గౌరవాన్ని బహిరంగంగా వ్యక్తపరుస్తున్నారు. లక్షలాదిమంది ఆయా విద్యాసంస్థల్లో చదివారని, తమ పిల్లలు కూడా ఆయా విద్యాసంస్థల్లో చదవాలని కోరుతున్నారన్నారు. ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా భావి తరాలను నాశనం చేసే విధంగా పభుత్వం ఎయిడెడ్ విద్యాసంస్థల విలీనానికి ముందుకెళితే జనసేన అధ్వర్యంలోఉద్యమిస్తామని జయరామిరెడ్డి హెచ్చరించారు.

## వైసీపీ పాలనలో మత్స్యకారులకు తీరని అన్యాయం

**జనసేన పార్టీ మత్స్యకార వికాస కమిటీ చైర్మన్ బొమ్మిడి నాయకర్**



ఎచ్చెర్ల, (జనస్వరం) : వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మత్స్యకారులకు తీరని అన్యాయం జరుగుతోందని జనసేన పార్టీ మత్స్యకార వికాస కమిటీ చైర్మన్ బొమ్మిడి నాయకర్ అన్నారు. ఈ మేరకు మండలం డి.మత్స్యలేశం గ్రామంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సముద్రతీరంలో చేపలవేటకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మత్స్యకారుల వలసల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. జెట్టీలు, హార్బర్లు నిర్మించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నేతలు ఘంటసాల విజయలక్ష్మి, యోగిరామ కృష్ణ, క్రాంతిశ్రీ, అర్జున్, చైతన్య, సయ్యద్ విశ్వక్సేన్, భూపతి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# 54 వార్డులలో పోటీ చేయడానికి సిద్ధం

### జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్




**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికలు రాబోతున్న సందర్భంగా జిల్లా జనసేన పార్టీ ఇంఛార్జ్ మనుక్రాంత్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు, అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. కరెంటు ఛార్జీలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ రేట్లు పెరిగిపోయాయి. రోడ్ల దుస్థితి మరీ దారుణంగా ఉంది. రైతులకు గిట్టుబాటు ధరలు లేవు. యువకులకు ఉపాధి అవకాశాలు లేవు. మన నెల్లూరులో అయితే ఇంటి పన్ను, నీళ్ల పన్ను, చెత్త పన్ను అని ప్రజల నుండి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. జనసేన పార్టీ ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ ఉంటుంది. సెప్టెంబర్ 2, 3, 4వ తేదీన రోడ్ల దుస్థితి గురించి ఎన్నో కార్యక్రమాలు చేసాం. జగన్ గారికి ప్రజల కష్టాలు కనిపించడం లేదు. వీటన్నింటిని గమనించిన ప్రజలు రాబోయే నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అన్నీ చోట్ల పోటీ చేస్తుందన్నారు. కచ్చితంగా ఎక్కువ సీట్లు గెలవబోతున్నాం. ఎందుకంటే ఎంతో మంది ప్రజలు జనసేనపార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. పవన్ కళ్యాణ్ దగ్గరకు వెళ్తే ఏ సమస్య అయినా తీరుతుందనే నమ్మకం ప్రజల్లో గట్టిగా ఏర్పడింది. జనసేన పార్టీ 2024 లో కచ్చితంగా అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉంది. అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి ఎంతో మంది పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. జనసేన పార్టీ నెల్లూరుకి ఏం చేయబోతున్నామో చెప్పి, ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రజలకు వివరంగా చెప్పి ప్రజల మనసులను గెలుస్తాం. నిస్వార్థంగా, నిజాయితీగా పనిచేసే ఏకైక పార్టీ జనసేన పార్టీ. భారీ స్థాయిలో విస్తృతంగా ప్రచారం కూడా మొదలపెట్టామని తెలిపారు.

## మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

### జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 28 డివిజన్లకు సం బంధించి అభ్యర్థిత్వం ఆశిస్తున్న పలువురు ఆశావహులు నేడు జనసేన పార్టీ నెల్లూరు సిటీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డికి దరఖాస్తులు సమర్పించారు. మేయర్ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వ్ అయిన నేపథ్యంలో ఎస్టీ సామాజికవర్గానికి చెందిన జనసేన వీరమహిళ ర్యూన్సీ తొలి ధరఖాస్తుని కేతంరెడ్డికి అందజేయడం గమనార్హం. మొదటిరోజు 15 మంది ఆశావహులు దరఖాస్తు చేసుకోగా వారిలో 8 మంది మహిళలు కావడం ఆనందకరమని, మైనారిటీ, బీసీ, ఎస్సీ సామాజికవర్గాల నుండి అధిక దరఖాస్తులు వచ్చాయని, కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అనే నినాదంతో నెల్లూరు నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ఎన్నికల్లో బలంగా నిలబడతామని ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు.

## మంత్రి కొడాలి నానికి ప్రతిపక్షాలను విమర్శించటంపైనే దృష్టి పెట్టారు

### జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్

**గుడివాడ, (జనస్వరం) :** గుడివాడ జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో నియోజకవర్గ ఇంఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో స్థానిక సమస్యలపై దృష్టి పెట్టకుండా మంత్రి కొడాలినాని ప్రతిపక్షాలను విమర్శించటం పైనే దృష్టి పెట్టారని విమర్శించారు. గుడివాడ ప్రధాన రహదారి గవర్నమెంట్ హాస్పిటల్‌కి అనేక రోగులు, గర్భిణులు ప్రయాణించే రహదారి గుంతలు మయంగా ఉందని అనేక సార్లు ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలిపారు. అక్టోబర్ 2న మా శక్తి కొలది బాగు చేసామని తెలిపారు. మళ్ళీ అది యదాస్థితికి వచ్చిందన్నారు. ఆర్అండ్‌బీ అధికారులు ఇంత వరకు చూడకపోవటం చాలా దారుణమని అధికారులు నిద్రపోతున్నారా? ప్రజలు ఇబ్బంది పడుతుంటే కనీస బాధ్యత లేదా ఆర్అండ్‌బీ అధికారులకు లేదా అని ప్రశ్నించారు. డీఈ బాధ్యత తీసుకుని రోడ్డును బాగు చేయాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు. తాగు నీరు కలుషితం అవుతున్నాయని దీని వల్ల ప్రజలు అనేక రోగాలు బారిన పడుతున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం పారదర్శకంగా ఉంటుందని గొప్పలు చెప్పి ఈ రోజున గుడివాడ పట్టణంలో అనేక అక్రమ లే అవుట్లు, అనుమతులు లేకుండా నిర్మిస్తున్న రెవిన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని, రాజకీయ నాయకుల ప్రోద్భలంతో జరుగుతున్నవి ప్రజలు మా దృష్టికి తెచ్చారని తెలిపారు. కావున రెవెన్యూ, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేసారు. ఈ విధంగా అనేక సమస్యలు గుడివాడ పట్టణంలో ఉన్నాయని వాటిపై దృష్టి పెట్టాలని మంత్రికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కొదమల గంగాధర రావు(జిల్లా కార్య దర్శి), షేక్ మీరా షరీఫ్, ఇంటూరి గజేంద్ర, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళను పరామర్శ

**పిఠాపురం, (జనస్వరం) :** తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో కొంత కాలంగా దూలపల్లి రాజులమ్మ అనే మహిళ అనారోగ్యంతో కాలు వాపు ఎక్కువ అయ్యి బాధపడుతున్న ఆమెను చూసి, మన జనసైనికులు పిఠాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారి భర్త డాక్టర్ మాకినీడి వీర ప్రసాద్‌కి తెలియజేశారు. వారు వెంటనే స్పందించి ఫోన్లో మాట్లాడి రాజులమ్మ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని ఆమెకు మెరుగైన వైద్యం కొరకు డాక్టర్లతో సంప్రదించి, మీకు నయం చేసే ప్రయత్నాలు చేస్తామని చెప్పటం జరిగింది. ఈ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటూ ముందు ఉంటానని చెప్పారు. మా జనసైనికులు కష్టం ఉన్నచోట ఎప్పుడూ ముందుండి సొంత కుటుంబంలా తోడుగా ఉంటారని, ప్రత్యేకంగా మన జనసైనికులు అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నానని శేషుకుమారి తెలియజేశారు. అలాగే వారికి కూరగాయలు, రైస్ బ్యాగ్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఠాపురం మండల అధ్యక్షురాలు తోలేటి శిరీష, చిత్రాడ ఎంపీటీసీ -1 దూలపల్లి రత్నం, చిత్రాడ 6వార్డు మెంబర్ విజయ రామలక్ష్మి, పిఠాపురం రూరల్ కార్యవర్గ సభ్యులు కోటిపల్లి గోపి, నిమ్మన దుర్గ బాబు, బాబిశెట్టి శివ నందీశ్వర రావు, పిఠాపురం రూరల్ ప్రచార కార్యదర్శి పెంకే జగదీష్, నంద్యాల జాన్ బాబు నాయుడు, మణికంఠ, యాగ సతీష్, అల్లు చందు, సిగాటపు వీరన్న, నాగం వెంకన్న, మేడతూ దేవబాబు, కోటిపల్లి రాజు, నాగం మధు, నురుకుర్తి సత్తిబాబు, దూలపల్లి అప్పారావు, గద్దంలోవ బాబు, దూలపల్లి చిన్నఅప్పారావు, దూలపల్లి రాఘవ, నురుకూర్తి అబద్ధం, దూలపల్లి నాగరత్నం, గెద్దం మని, శిలి బాబ్జి, జనసైనికులు తదితరులు రాజులమ్మ కుటుంబాన్ని పరామర్శించడానికి విచ్చేసారు. జనసైనికులు అందరు వారితో మాట్లాడి, మీకు పూర్తిగా నయం అయ్యే వరకు తమ వంతు ఇదే స్ఫూర్తితో అండగా ఉంటామని జనసైనికులు అందరూ కలిసి ఇలాంటి కార్యక్రమాల్లో ముందుకు సాగుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారితో మమేకమై ఉంటారని తెలియజేశారు.

## టీడీపీ, వైసీపీ దొంగ దీక్షలు ఆపండి

### జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్

**తుని, (జనస్వరం) :** రాష్ట్రంలో టిడిపి, వైసిపి దొంగ దీక్షలు నాటకాలు ఆపి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు దృష్టి సారించాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ అన్నారు. స్థానిక బాలాజీ లాడ్జ్ ఆవరణలో బుధవారం నిర్వహించిన జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జన సేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రలో జన సేన పార్టీ అధికారంలోకి రావాలని, గెలుపే లక్ష్యంగా జన సైనికులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రములో మరో రెండేళ్ల తర్వాత తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆ దిశగా జనసేన నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జనాగ్రహ పేరుతో దొంగ దీక్షలు చేస్తుందని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. పేద ప్రజల దగ్గర నుంచి రేషన్ కార్డులు, పింఛన్లు కార్డులు తొలగించడం సరికాదన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు రద్దు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## స్మశాన వాటికకు దారి సమస్యలు పరిష్కరించాలి

### శింగనమల జనసేన నాయకులు సాకే మురళి కృష్ణ



**శింగనమల, (జనస్వరం) :** మండల పరిధిలోని నాగులగుడ్డం తండా లో స్మశానవాటికకు దారి అడ్డగించడం చాలా దారుణం. ఇలాంటి సంఘటనలు నియోజకవర్గంలో చాలా గ్రామాలలో వుండాయి అన దానికి యల్లనూరు మండలం పెద్దమల్లేపల్లి గ్రామంలో మొన్న జరిగిన స్మశానవాటిక సంఘటన, ఈరోజు నాగులగుడ్డం తాండలో జరిగిన సంఘటనలే ఉదాహరణ శింగనమల నియోజకవర్గములో SC కాలనీ వాసులకు స్మశానవాటికలకు దారులు మూసివేస్తున్న అగ్రవ ర్ణాల వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని శింగనమల నియోజకవర్గం జనసేన నాయకులు సాకే మురళీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామాలలో స్మశానవాటిక దారి సమస్యలకు అధికారులు స్పదించి పరిష్కరించాలని లేకపోతే జనసేన పార్టీ తరపున గ్రామాలు తిరిగి ఉద్యమాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు.

## నగరంలో అపరిశుభ్రత అధికంగా ఉంది

### ఏలూరు నియోజకవర్గ ఇంఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు



ఏలూరు, (జనస్వరం) : ఏలూరు నగరంలో అపరిశుభ్రత అధికంగా ఉందని, రహదారులన్నీ చెత్తా చెదారాలతో అధ్వానంగా మారాయని, దీనిపై జనసేన ప్రజల కోసం పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉందని జనసేన ఏలూరు నియోజకవర్గ ఇంఛార్జ్ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. జనసేన కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఏ వీధిలో చూసినా అపరిశుభ్రతే దర్శనమిస్తోందని పేర్కొంటూ అందుకు సంబంధించిన ఫోటోలను ప్రదర్శించారు. ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన క్లీన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిసిటీకే పరిమి తమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఏలూరు నగర అధ్యక్షుడు కాశీ నరేష్, ఉపాధ్యక్షుడు బొత్స మధు, అధికార ప్రతినిధి అల్లు సాయిచరణ్ తేజ్, నగర సహాయ కార్యదర్శి ధర్మేంద్ర, మండల కోశాధికారి పైడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ



**రాజోలు, (జనస్వరం) :** రాజోలు నియోజకవర్గంలో పలు గ్రామాలలో గత తొమ్మిది రోజులు నుంచి రాజోలు మండలం పరిషత్ ఉపాధ్య క్షులు ఇంటిపల్లి ఆనందరాజు (వైస్ ఎంపీపీ) ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యులుగా చేరిన జనసేన కార్యకర్తలకు రోజుకు గ్రామం చొప్పున ఇంటింటికి వెళ్లి కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆఖరి రోజున చింతలపల్లి గ్రామంలో క్రియాశీలక సభ్యత్వ కిట్లును జనసేన కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఇప్పటివరకు జనసేన పార్టీలో గెలిచిన ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, సర్పంచులు, జనసేన పార్టీ జిల్లా సం యుక్త కార్యదర్శిల చేతులమీదుగా అందజేశారు. ఈ సభ్యత నమోదు కార్డుతో పాటు, ఐదు లక్షల ప్రమాద భీమా పత్రం, పార్టీ ఏడు సిద్దాంతాలతో కూడిన వివరాలు, పవన్ కళ్యాణ్ ఫోటో, అధ్యక్షుల వారి మనోగతం పేపర్, కిట్టుతో జతపరిచి ఇవ్వటం జరిగింది. ఇప్ప టివరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మలికిపురం మండలం మండల పరిషత్ అధ్యక్షురాలు మేడిచర్ల వాణి జనసేన పార్టీ (ఎంపీపీ), అడబాల శ్రీనివాసరావు (కాటన్ పాడు ఎంపీటీసీ), సుందర శ్రీను (గూడపల్లి ఎంపీటీసీ), కుడుపూడి మల్లేశ్వరి (కూనవరం ఎంపీటీసీ), పున్నం నాగదుర్గ(మెరక పాలెం ఎంపీటీసీ), బైరానాగరాజు (అంత ర్వేది దేవస్థానం ఎంపీటీసీ), దార్ల కుమారి లక్ష్మి (రాజోలు ఎంపీటీసీ) జిల్లా సంయుక్త కార్యదర్శులు గుబ్బల రవి కిరణ్, జనసేన నాయ కులు, బోనము సాయి, గద్దం మహాలక్ష్మి ప్రసాద్, అడ్డ గళ్ళ బంగా రాజు, సోడా మోహనరంగా, రుద్ర సూర్యనారాయణ, పిప్పళ శ్రీను, మార్ల పూడి మధు, పిప్పళ లక్ష్మణరావు, కోళ్ల సత్తిబాబు, గానసాల బాలాజీ, గానసాల రామరాజు, పలివెల రమేష్, అద్దేపల్లి గోపి, లంక పల్లి రమేష్, కోళ్ల వేణు, కోళ్ల మల్లి, అలాగే ప్రతి గ్రామంలో జనసైని కులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. జనసేన పార్టీ అధిష్టానం నాకు ఇచ్చిన క్రియాశీలక సభ్యత్వపు బాధ్యతను సమర్థవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఇంటిపల్లి ఆనందరాజు పేర్కొన్నారు.